# మున్సిపల్ పోరు బరిలో అంబటి సతీష్ 5వ వార్డు నుండి నామినేషన్ దాఖలు

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా రంగంలోకి..
### స్థానికుడికే మా ఓటు అంటున్న వార్డు ప్రజలు
### నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తా: అంబటి సతీష్

మంథని, జనవరి 30 వుదయం ప్రతినిధి మంథని మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో పట్టణంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మున్సిపల్ పరిధిలోని మొత్తం 13 వార్డులకు గాను, 5వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా అంబటి సతీష్ గురువారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన తన మద్దతుదారులతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. సేవా కార్యక్రమాలే పెట్టుబడిగా..అంబటి సతీష్ గతంలో ఎన్నో సామాజిక, సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. ముఖ్యంగా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు విశిష్ట సేవలు అందించడంతో పాటు, హనుమాన్ జయంతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించి వార్డు ప్రజలకు చేరువయ్యారు. చిన్నప్పటి నుండి ఇదే వార్డులో పెరగడం, స్థానికుడు కావడంతో పాటు అందరితో స్నేహభావంతో మెలిగే గుణం



మంథని మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పిస్తున్న అంబటి సతీష్.

ఆయనకు కలిసివచ్చే అంశాలని విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో..నామినేషన్ అనంతరం అంబటి సతీష్ మాట్లాడుతూ.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో తాను బరిలో ఉన్నానని, ప్రజలు తనను గెలిపిస్తే నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి ఇంటి కష్టసుఖాల్లో తోడుంటానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల మద్దతుఅంబటి సతీష్ అభ్యర్థిత్వంపై 5వ వార్డు ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారు. “మా వార్డు సమస్యలు తెలిసిన స్థానికుడు, నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిని గెలిపించుకుంటాం” అని వారు ముక్తకంఠంతో పేర్కొంటున్నారు. వార్డులో సతీష్ గెలుపు ఖాయమని పలువురు చర్చించుకుంటున్నారు. ఫోటో రైటప్: మంథని మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పిస్తున్న అంబటి సతీష్.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లి

పెద్దపల్లి జనవరి 30(వుదయం ప్రతినిధి) ఈ రోజు తెలంగాణ మహాత్మా జ్యోతిబా పూలే బి.సి. బాలికల గురుకుల పాఠశాల, పెద్దపల్లి నందు స్పర్శ్ లెప్రసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ (౹ాఒ౦అ) అనగా జాతీయ కుష్టు నిర్మూలన అవగాహన కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు అవుదామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ వర్ధంతి రోజున ప్రతి సంవత్సరం జాతీయ కుష్టు నిర్మూలన దినోత్సవం (౦నిబితి–ఒవజూతీనీబఎ ఆజీఎ) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డీపీఎంఓలతో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు,



ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పిస్తారని అన్నారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో యూత్ సంఘాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, డ్వాక్రా గ్రూప్ మహిళలను భాగస్వాములుగా చేసి ప్రతిజ్ఞలు చేయించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్పర్శ లేని రాగి లేదా గోధుమ రంగు మచ్చలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి పూర్తి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని, నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు కె. రమేష్, బి. దేవి సింగ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉమా మహేశ్వర్, ఎంపీహెచ్ఈఓ రాజేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రిన్సిపాల్ దీప్తి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



మంథని జనవరి 30 వుదయం ప్రతినిధి మంథని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. శుక్రవారం మంథని పట్టణం గాంధీ చౌక్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ....మహాత్మా గాంధీ సత్యం,అహింసా మార్గంలో పోరాటం ప్రపంచవ్యాప్తంగా పౌర హక్కుల ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిందనీ అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ కోసం ఖాదీ, గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించారు. బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక నాయకుడు, సామాజిక కార్యకర్త అని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పేరును లేకుండా చేస్తున్నారని ధ్వజం ఎత్తేరు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సత్యం అహింసతో అదే బాటలో నడుస్తూ సమర్థవంతంగా పాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ జి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,జిల్లా మీడియా ఇంచార్జీ అరెల్లి కిరణ్, బీసీ సెల్ టౌన్ అధ్యక్షులు బండారి ప్రసాద్ నాయకులు ఎల్లంకి వంశీ, మూల పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ ఇసంపెల్లి లక్ష్మీ శ్రీనివాస్, మారుపాక నిహారిక, ఉట్ల అనిల్ రెడ్డి, మబ్బు తిరుపతి, ఎసన్, కొయ్యల దేవేందర్, విజయ్, సురేష్, కుమార్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# పురపాలక పోరులో పుప్పాల తిరుపతి విజయం ఖాయం

### గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం
### 11వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
### అనేక సేవా కార్యక్రమాలే గెలుపుకు సోపానాలు

మంథని,జనవరి 30 వుదయం ప్రతినిధి మంథని పురపాలక సంఘం ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరింది. పట్టణంలోని మొత్తం 13 వార్డులకు గాను, 11వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ తరఫున సీనియర్ నాయకులు పుప్పాల తిరుపతి శుక్రవారం తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చల ప్రకారం ఆయనకే టికెట్ ఖాయమని తెలుస్తోంది. అనుభవం.. ఆత్మీయతపుప్పాల తిరుపతికి రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. ఆయన సతీమణి పుప్పాల భాగ్యలక్ష్మి గతంలో మంథని మేజర్ గ్రామపంచాయతీకి ఉప సర్పంచిగా పనిచేసి ప్రజలకు సేవలందించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 2వ వార్డు నుండి పోటీ చేసిన అనుభవం కూడా ఆయనకు ఉంది. ప్రస్తుతం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సహకారంతో 11వ వార్డు బరిలో నిలిచి, విజయం సాధించాలనే పట్టుదలతో తిరుపతి ముందుకు సాగుతున్నారు. ప్రజల మనిషిగా గుర్తింపుచిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ కలుపుకొని పోయే స్వభావం కలిగిన తిరుపతి, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తుంటారు. ముఖ్యంగా గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని దాదాపు అన్ని గణేష్ మండపాల్లో అల్పాహారం పంపిణీ చేసి భక్తుల అభిమానాన్ని చూరగొన్నారు. దేవీ నవరాత్రులతో పాటు వివిధ ధార్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సేవా తత్పరతను చాటుకున్నారు. స్థానికుడు కావడం ప్రధాన బలం11వ వార్డులో స్థానికంగా అందుబాటులో ఉండడం, వార్డు ప్రజలతో విడదీయరాని సంబంధం




కలిగి ఉండడం తిరుపతికి ప్రధాన బలం. “వార్డు ప్రజల కష్టసుఖాల్లో తోడుండే స్థానికుడికే మా ఓటు'' అని వార్డు వాసులు చర్చించుకుంటున్నారు. మంథని మున్సిపల్ రాజకీయ వర్గాల్లో కూడా ఆయన గెలుపుపై సానుకూల చర్చ నడుస్తోంది. ప్రచారంలో ముందంజపుట్ట మధూకర్ ఆశీస్సులతో తాను తప్పక విజయం సాధిస్తానని తిరుపతి విశ్వాసం వ్యక్తం చేశారు. గెలిచిన తర్వాత సామాన్య ప్రజా సేవకుడిలా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొంటూ, అందరికంటే ముందే ప్రచారాన్ని ముమ్మరం చేసి ఓటర్ల ఆశీర్వాదం కోరుతున్నారు.

# భారీ మెజారిటీతో బీజేపీ గెలుపు ఖాయం...

### ఆశాభావం వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు



మెట్ పల్లి జనవరి 30 (వుదయం ప్రతినిధి) మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవబోతున్నారని మున్సిపల్ చైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని పలు వార్డులకు చెందిన బీజేపీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే ముందు బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు ను కలిశారు ఈ సందర్భంగా వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద బీజేపీ అభ్యర్థులు కలువగా వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించి చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుని మున్సిపల్ లో బీజేపీ జెండాను ఎగరేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్ బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి బొడ్ల ఆనంద్ కొయ్యల లక్ష్మణ్ న్యాయవాది బద్దం గంగాధర్ నాయకులు బొడ్ల అనిల్ ముక్క నరేష్ జెట్టి సతీష్ భోగ త్రిలోక్ జెట్టి రూపేష్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నేత అయిండ్ల గణేష్

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సంజయ్
### 15 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో పని చేశా...
### తనకు తగిన గుర్తింపు న్యాయం జరగలేదని ఆవేదన...

కోరుట్ల జనవరి 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో కోరుట్ల పట్టణ 8వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిండ్ల గణేష్ పలువురు నాయకులతో కలిసి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు కోరుట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక 8వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిండ్ల గణేష్ తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కోరుట్ల మల్లేష్ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా అయిండ్ల గణేష్ మాట్లాడుతూ తాను గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేశానని అయినప్పటికీ తనకు తగిన గుర్తింపు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని



చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ విధానాలు ముఖ్యంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నాయకత్వం తనను ఆకర్షించిందని తెలిపారు అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని అందరికీ సముచిత గౌరవం అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ నూతనంగా పార్టీలో చేరిన 8వ వార్డు నాయకులు అయిండ్ల గణేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 29వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా షికారి స్రవంతి గోపి నామినేషన్ దాఖలు...



కోరుట్ల జనవరి 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల హడావుడి ఓరెత్తింది అందులో భాగంగా జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియలో భాగంగా కోరుట్ల పట్టణ 29వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా షికారి స్రవంతి గోపికృష్ణ శుక్రవారం తమ నామినేషన్ అధికారికంగా దాఖలు చేశారు నామినేషన్ దాఖలు సందర్భంగా షికారి స్రవంతి గోపికృష్ణ లు మద్దతుదారులు అభిమానులతో భారీ సంఖ్యలో మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ వేశారు పట్టణంలోని ఎన్నికల వాతావరణ ఉత్కంఠ భరితంగా మారింది అనంతరం షికారి స్రవంతి గోపికృష్ణ లో మాట్లాడుతూ 29వ వార్డులోని ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు డ్రైనేజీ రోడ్లు పారిశుధ్యం వీధి దీపాల వంటి మౌలిక సమస్యలను ప్రాథమిక ప్రాధాన్యంగా పరిష్కరించడమే తమ లక్ష్యం అని తెలిపారు కౌన్సిలర్ గా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పనిచేస్తానని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు అలాగే మహిళలో యువత వృద్ధులు పేద వర్గాల సంఖ్య మనకి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు వాడు అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకొని ముందుకు వెళ్లాలని తమ ఆశయమని తెలిపారు ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి 29వ వార్డును ఆదర్శవడుగా తీర్చిదిద్దుతామని దీమా వ్యక్తం చేశారు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రోజురోజుకు రాజకీయం ఉత్కంఠ ఫలితంగా మారుతుంది ఈ నామినేషన్ కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రముఖులు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎస్సై చంద్రమోహన్‌కు ఘన సన్మానం

చిన్న కోడూరు,( సిద్ధిపేట): జనవరి 30 (వుదయం ప్రతినిధి)సిద్ధిపేట జిల్లా చిన్న కోడూరు మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రమోహన్‌ను గురువారం జగదేవపూర్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జగదేవపూర్ నాయకులు ఎండీ షరీఫ్, బీమారీ గణేష్ ముదిరాజ్, ఎండీ అలీమ్ మరియు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రామచంద్రంలు ఎస్సైని పుష్పగుచ్ఛంతో అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. గతంలో జగదేవపూర్‌లో పనిచేసిన సమయంలో చంద్రమోహన్ లా అండ్ ఆర్డర్‌ను సమర్థవంతంగా నిర్వహించారని, ప్రజల పక్షాన నిలబడి మంచి పేరు సంపాదించుకున్నారని నాయకులు కొనియాడారు. చిన్న కోడూరు మండలంలో కూడా అదే రీతిలో సేవలందించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం. జనవరి 30 (వుదయం ప్రతినిధి) భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ (ఃఊఇఒ కంపెనీ వెనుక భాగంలో) మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి గారు పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ గారి అహింసా మార్గం, సత్యాగ్రహం, త్యాగబుద్ధి దేశానికి ఎల్లప్పుడూ మార్గదర్శకమని తెలిపారు. యువత గాంధీజీ ఆశయాలను ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువకులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీ గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

# స్వామీజీ ఆశీస్సులతో అభ్యర్థుల చేతికి నామినేషన్ పత్రాలు

నారాయణపేట టౌన్ జనవర 30(వుదయం ప్రతినిధి) నారాయణపేట మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులు శక్తిపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ స్వామి శాంతా నంద పురోహిత్ చేతుల



మీదుగా అమ్మవారి దగ్గర పూజలు చేయించి నామినేషన్ పత్రాలను అందుకున్నారు. వారు విజయం పొందాలని కోరుతూ స్వామీజీ వారికి ఆశీర్వచనాలు అందించి నామినేషన్ పత్రాలను అందజేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేయాలి

**,రహదారులపై ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

నాగర్ కర్నూల్ జనవరి 30(వుదయం ప్రతినిధి)రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆర్అండ్బీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. రోడ్ సేఫ్టీ మాసంలో గుర్తించిన ప్రమాద స్థలాలను మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, జాతీయ రహదారి శాఖా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,??.. ఇటీవల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ఈ ప్రమాదాలను నివారించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో చేపడుతున్న భద్రతాపరమైన చర్యలపై మరింత దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకోసం జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని స్పష్టం చేశారు.రోడ్ల పురోగతి పనులు జరుగుతున్న ప్రాంతాలకు కనీసం 500 మీటర్ల దూరం నుంచే సూచిక బోర్డులు, తగిన డైవర్షన్లు ఏర్పాటు చేయాలని, వేగ నియంత్రణకు సంబంధించిన బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో తగిన లైటింగ్ వ్యవస్థ, బ్లింకర్లు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. సైన్బోర్డులు, డైవర్షన్ల ద్వారా వేగ నియంత్రణతో పాటు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు.మున్సిపాలిటీల పరిధిలో గుర్తించిన ప్రదేశాల్లో తప్పనిసరిగా ఐమాక్స్ లైట్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్కు సూచించారు.పాఠశాల విద్యార్థులను రవాణా చేసే బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండేలా తనిఖీలు నిర్వహించాలని, ప్రతి పాఠశాల డ్రైవర్ ఫిట్నెస్ను ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్ల ద్వారా ధ్రువీకరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీవోను ఆదేశించారు. స్కూల్ బస్సుల ఫిట్నెస్ తనిఖీల్లో నిర్లక్ష్యం వహిస్తే పూర్తి




బాధ్యత రవాణా శాఖదేనని కలెక్టర్ స్పష్టం చేశారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించి ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టాలని డీఈవోను ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు రోడ్డు మధ్యలో నిలిపివేస్తున్న ఘటనలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాంటి ఘటనలను అరికట్టాలని, డ్రైవర్లకు పూర్తి అవగాహన కల్పించాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.నాగర్కర్నూల్ జిల్లాలో రహదారుల వెంట ఉన్న 63 గ్రామాల్లో యువకులకు సీపీఆర్ (అఖఖీ)పై శిక్షణ ఇచ్చి, ప్రమాదాలు జరిగిన సమయంలో అత్యవసర ప్రథమ చికిత్స అందించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డీఎంహెచ్వోను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాబోయే రోజుల్లో ప్రమాదాలు తగ్గేలా చూడాలన్నారు. దీనికిగాను ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని రోడ్డు ప్రమాదాలు తగ్గేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ,??.. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతిరోజూ ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, పట్టణాలు–గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపడుతున్నామని వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల అనేక అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నామని పేర్కొంటూ, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కోరారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రత విషయంలో పోలీస్ శాఖ రాజీ పడబోదని, ప్రమాదాల నివారణకు నిరంతరం కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణాధికారి చిన్న బాలు, డీఈఓ రమేష్ కుమార్, పోలీస్, ఎన్హెచ్, వైద్య ఆరోగ్యశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రవాణాను అరికట్టాలి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ జనవరి 30(వుదయం ప్రతినిధి)మాదకద్రవ్యాల అక్రమ రవాణా వెనుక ఉన్న మూలాలపై గట్టి దెబ్బ కొట్టేలా జిల్లా అధికారులు అంతర్గత సమాచారాన్ని సేకరించి, జిల్లాను మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు కృషి చేయాలని సంబంధిత శాఖల అధికారులను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో గత సంవత్సరం మాదకద్రవ్యాల రవాణాలో నమోదైన 9 కేసులపై కలెక్టర్ ఆరా తీశారు, ఆయా కేసుల పురోగతిపై అదనపు ఎస్పీతో అడిగి తెలుసుకున్నారు .మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, సరఫరా చేసే వారికి విధిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అదనపు ఎస్పీని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,??? ప్రస్తుతం సమాజాన్ని అల్కహాల్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీవ్రంగా పీడిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువతతో పాటు అధికారులు కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతున్న సమయంలో స్వల్పంగా అయినా పెడదారి పట్టితే వారి జీవితాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు తప్పనిసరిగా గుర్తించి పిల్లలపై ప్రత్యేక




శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామ స్థాయిలో, విద్యా సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల విక్రయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ వ్యవహారాల్లో ఎక్కడైనా పాఠశాల సిబ్బంది లేదా ఉద్యోగుల ప్రమేయం ఉన్నట్లయితే, వారిని ఉద్యోగం నుంచి పూర్తిస్థాయిలో తొలగించేలా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో మత్తు పదార్థాలకు బానిసైన వారికి ఆసుపత్రుల్లో చికిత్స అందించడంతో పాటు, కనీసం ఆరు నెలల పాటు కౌన్సిలింగ్ నిర్వహించి పూర్తిస్థాయిలో మాదకద్రవ్యాల వినియోగం నుంచి దూరం చేసేలా అవగాహన కల్పించాలని వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి.అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, డిఎంహెచ్వోఓ డాక్టర్ రవి నాయక్, డీఈఓ రమేష్ కుమార్, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్రాంత నిరీక్షణ..

**పెన్షనర్ల గోడు పట్టించుకోని కేంద్రం...**
**తొమ్మిదేళ్లుగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదాయపు పన్ను మినహాయింపునకు పెన్షనర్ల ఆందోళనలు...**
***ఫిబ్రవరి 1న పార్లమెంట్ లో ప్రవేశ పెట్టనున్న కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2026-27***











జగిత్యాల జనవరి 30 (వుదయం ప్రతినిధి) దాదాపు 30 ఏళ్ల కు పైగా ప్రభుత్వం కు ప్రజలకు సేవాలను అందించి విశ్రాంత జీవనంలో ఆసరాగా ప్రభుత్వం ప్రతి నెలా అందించే గౌరవ భృతి యే పెన్షన్ అలాంటి పెన్షన్ పై ప్రతి నెల ఆదాయపు పన్ను ట్రెజరీ అధికారులు వసూలు చేసి ఆర్థిక సంవత్సరం చివరిన ఫిబ్రవరి లో చలాన్ ద్వారా ఆదాయపు పన్ను శాఖకు పంపిస్తారు కాగా 2026 ఫిబ్రవరి 1న పార్లమెంట్ లో జరుగనున్న 2026-27 కు సంబంధించిన బడ్జెట్ సమావేశంలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు ను కేంద్రం ప్రవేశ పెట్టనున్నట్లు ప్రకటించింది ఈ నేపథ్యంలో కొత్త ఆదాయపు పన్ను చట్టంలో నైనా తమను కరుణించి ఆదాయపు పన్ను చట్టం నుంచి తమను మినహాయిస్తారా..? అంటూ కేంద్ర రాష్ట్ర పెన్షనర్లు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు గత తొమ్మిది ఏళ్ళుగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో అన్ని జిల్లా లతో జగిత్యాల జిల్లాలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవ భృతిగా ప్రతి నెల ఇస్తున్న పెన్షన్ పై ఆదాయపు పన్ను మినహాయింపును కోరుతూ ప్రధాన మంత్రి కి కేంద్ర ఆర్థిక మంత్రి కి పోస్టు కార్డులపై వినతులు పంపుతున్నారు కలెక్టరెట్ ఆర్డీవో కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తున్నారు పెన్షనర్ల కేంద్ర జేఏసి చైర్మన్ గాజుల నర్సయ్య ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా నుంచి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పెన్షనర్లు వ్యయ ప్రయాసలకు గురవ్వుతూ ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొంటూ కేంద్ర ఎంపీ లకు మంత్రులకు పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని అలాగే లోక్ సభ లో 2025-2026 ఆర్థిక బిల్లు లో ఆమోదించిన పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించాలని పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలనే డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాలు అందజేస్తున్నారు

ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలి...

హరి అశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా

రిటైర్డ్ ఉద్యోగులు ఉపాధ్యాయులకు ప్రతి నెల ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను విధించడం సరికాదు ఉద్యోగులకు సైతం ఆదాయపు పన్ను పరిమితి 30 లక్షల రూపాయలకు పెంచాలి 2026 ఫిబ్రవరి 1న పార్లమెంట్ లో ప్రవేశ పెట్టె కేంద్ర బడ్జెట్ లో పెన్షనర్లకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలి అలాగే పాత పెన్షన్ దార్లకు నష్టం చేసే 2025-2026 ఆర్థిక బిల్లులో చేసిన పెన్షన్ సవరణ లను ఉపసంహరించాలి లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం

ఉద్యమిస్తున్నా కేంద్రం కరుణించడం లేదు..

పిసి హన్మంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి టిపిసిఏ జగిత్యాల జిల్లా జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో తొమ్మిది ఏళ్ళుగా ఆందోళనలు చేస్తున్నాం ఈసారైనా కేంద్రం ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టె ఆదాయపు పన్ను బిల్లులో పెన్షనర్లకు ఆదాయపన్ను మినహాయిస్తారని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నాం

పెన్షన్ సవరణ లను ఉపసంహరించాలి...

గౌరిశెట్టి విశ్వనాథం జిల్లా కోశాధికారి టిపిసిఏ జగిత్యాల జిల్లా

పెన్షనర్ల ను పాత కొత్త పెన్షనర్లు గా విడదీసే పెన్షన్ సవరణ బిల్లును కేంద్రం రద్దు ఉపసంహరించుకోవాలి మా రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పాత పెన్షన్ దారుల కొంపలు ముంచే పెన్షన్ సవరణ బిల్లు ను ఉపశమహరించాలని ఆందోళనలు చేస్తున్నాం ఈ బిల్లు ఉప సంహారణ బిల్లు ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని కోరుతున్నాం

# రామాలయానికి 41వేల రూపాయల ఫర్నిచర్ అందజేత..

**.దాతృత్వం చాటుకున్న వైద్యులు డాక్టర్ హేమంత్ కుమార్....**

నాగర్ కర్నూల్ జనవరి 30(వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి భక్తుల సౌకర్యార్థం వినియోగించుటకు మూడు స్టీల్ బెంచీలు, 25 కుర్చీలు 41వేల విలువ గల ఫర్నిచర్ ను నాగర్ కర్నూల్ లోని శ్రీ హేమంత్ న్యూరో మల్టీస్పెషల్టి హాస్పిటల్ న్యూరాలజీ ఫిజీషియన్ డాక్టర్ హేమంత్ కుమార్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రియాంక లు ఆలయ ప్రధాన అర్చకులు కందదై వరదరాజన్ అయ్యంగార్ కు అందజేశారు. రామాలయంలో విశేషంగా జరుగుతున్న నిత్య పూజా కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలకు వీటిని వినియోగిస్తామని అర్చకులు తెలిపారు. అనంతరం వైద్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్థం రవీందర్, గొల్ల రాములు, మన్యపు రెడ్డి, రమాదేవి, శారద, పాండురంగయ్య, స్వామి భక్తులు మహిళలు పాల్గొన్నారు.



# రాజారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల జనవరి 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లో చికిత్స పొంది (తీసుకొని) ఇంటికి రాగా వారిని అంతర్గం గ్రామంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# విజయవంతమైన కంటి చికిత్స శిబిరం.



..నాగర్ కర్నూల్ జనవరి 30 (వుదయం ప్రతినిధి)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా శుక్రవారం నాడు పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 86 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 38 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వై. శ్రీనివాసులు,సుకుమార్ రెడ్డి,నరసింహ, చెన్నకేశవులు, ప్రకాష్, సురేష్ ,ఆజ చారి, సురేష్ చారి,తదితరులు పాల్గొన్నారు.

# పరుగేత్తాడు..ప్రాణం నిలిపాడు...

**మున్సిపల్ ఉద్యోగి తెగింపు తో నిలిచిన పసివాడి ప్రాణం...**

జగిత్యాల జనవరి 30 (వుదయం ప్రతినిధి) ఎన్నికల విధుల్లోకి చేరే ముందే ఆఫీస్ కు చేరిన మున్సిపల్ ఉద్యోగి టి తాగేందుకు శ్రీరామ చౌరస్తా కు పోతున్నాడు అదే సమయంలో అక్కడ ఆటో ను డికొన్న యాక్టీవా వాహనం క్రింద పడింది దానిపై ఓ అబ్బాయి యువతి తోపాటు ఓ ఐదెండ్లకు పైబడిన ఓ చిన్న బాబు క్రింద పడిపోగా రోడ్డు మధ్యలో ఉన్న సెంట్రల్ పోల్ సిమెంట్ దిమ్మ కు ఆ బాబు తల తగిలి కండ్లు తెలేషాడు అప్పుడే అక్కడికి చేరుకొన్న మున్సిపల్ ఉద్యోగి రాజేష్ పసివాడి పరిస్థితిని గుర్తించి రెండు చేతుల్లో పిల్లాడిని ఎత్తుకొని సివిల్ ఆసుపత్రి కి చేరుకొన్నాడు తల్లి మామ తేరుకునే లోగానే పసివాడిని ప్రభుత్వ ఆసుపత్రి కి పరుగెత్తుకెళ్ళి చేర్చగా అక్కడి వైద్యులు పిల్లవాడి పరిస్థితి ని గుర్తించిన వెంటనే సిపిఆర్ చేయగా పసివాడి ప్రాణం నిలిచింది బోరున విలపిస్తూ ఆసుపత్రి కి వెళ్లిన తల్లికి కొడుకు తేరుకొని ఏడుస్తూ కనిపించడంతో అందరు ఊపిరి పీల్చుకొన్నారు నాకెందుకు అని ఆలోచించే నేటి తరుణంలో మున్సిపల్ ఉద్యోగి రాజేష్ చేసిన మేలును సంఘటన స్థలంలో ఆసుపత్రి లో పలువురు అభినందించారు



# బాలికలు సృజనాత్మకత, సమయస్ఫూర్తితో ఆలోచించి జీవితంలో రాణించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్**

నాగర్ కర్నూల్ జనవరి 30 (వుదయం ప్రతినిధి)నేటి పోటీ ప్రపంచంలో బాలికలు కేవలం పుస్తక జ్ఞానంతోనే కాకుండా సృజనాత్మకతను జోడిస్తూ సమయస్ఫూర్తి, వివేకంతో కూడిన ఆలోచనలతోనే ముందుకు సాగాల్సిన అవసరం ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.శుక్రవారం కొల్లాపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు సృజనాత్మకతను పెంపొందించే విధంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సృజనాత్మకత (అభ్యసనా కేంద్రాన్ని క్రియేటివిటీ లర్నింగ్ రూమ్) ను డీఈఓ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను సమర్థంగా విశ్లేషించి, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యమే భవిష్యత్ విజయానికి పునాది అవుతుందని, ప్రతి బాలిక సృజనాత్మకతను పెంపొందించుకొని జీవితంలో ఉన్నత స్థితిలోకి రాణించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, పట్టుదల, సానుకూల దృక్పథాన్ని అలవర్చుకుంటే లక్ష్య సాధన సులభమవుతుందని సూచించారు. కష్టకాలాల్లో నిరుత్సాహపడకుండా అవకాశాలుగా మలుచుకుని ముందడుగు వేయగలిగిన విద్యార్థులే జీవితంలో రాణిస్తారని డిఈఓ సందర్భంగా తెలిపారు.రానున్న పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత మంచి మార్కులు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జి సి డి ఓ శోభారాణి మాట్లాడుతూ....సృజనాత్మకత అభ్యసన కేంద్రం ద్వారా విద్యార్థినులు ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా ఉపయోగకరంగా మలుచుకుంటూ వివిధ రకాల కళా–నైపుణ్య కార్యకలాపాల్లో పాల్గొంటారని,ఈ అభ్యాస కేంద్రంలో ఆర్ట్, క్రాఫ్ట్, వేస్ట్ టు వెయిల్త్ వంటి కార్యక్రమాలతో పాటు బంజారా కళ, గృహోపకరణాల అలంకరణ వస్తువులు, సైన్స్ ప్రాజెక్టులు తదితరాలను విద్యార్థినులు స్వయంగా తయారు చేస్తున్నారని ఆమె తెలిపారు. బాలికలలో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి వస్తోందని కేజీబీవీ విద్యార్థినులు ఇప్పటికే ఆర్ట్ అండ్ క్రాఫ్ట్లో మంచి నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారని, వారిని మరింత ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయ బృందం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని హామీ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కేంద్రం ద్వారా బాలికలకు ఆత్మవిశ్వాసం పెరిగి, భవిష్యత్తులో స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి ఉపయోగపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థులు రూపొందించిన వివిధ కళల ఉత్పత్తులను వస్తువులను డిఇఓ పరిశీలించారు. అంతకుముందు డిఇఓ పట్టణంలోని రాజీవ్ వీధి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అనిత భౌతిక దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు, అధ్యక్షులు అయూబ్

వర్ధన్నపేట, జనవరి 30 (వుదయం ప్రతినిధి) :వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ, వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సీత్యతండా కు చెందిన మహిళా కానిస్టేబుల్ రామావత్ అనిత ఆత్మహత్య చేసుకొని మరణించగా శుక్రవారం రోజున వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక దేహానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద ఘటన పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే నాగరాజు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, స్థానిక సర్పంచ్ నరేష్, మాజీ సర్పంచ్ హేమ్లా నాయక్, సర్పంచ్లు చిటూరి శంకర్, గాడిపెల్లి మహేందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు...



# కుష్టు వ్యాధిగ్రస్థులపై వివక్షత చూపొద్దు

- డేమియన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్
- వ్యాధిపై అవగాహన సదస్సు
- ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం




**నెల్లూరు (వుదయం ప్రతినిధి) జనవరి 30వ తేదీ** కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా), డేమియన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ లెప్రసీ డే (ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం) సందర్భంగా కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు మరియు పండ్లు, బిస్కెట్స్, స్వీట్లు పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డేమియన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ ఎస్.సతీష్ పాల్గొని మాట్లాడుతూ కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తులను వివక్షతతో చూడరాదని, వారి గౌరవాన్ని కాపాడాలని అన్నారు. డేమియన్ ఫౌండేషన్ అర్బన్ లెప్రసీ అండ్ టీబీ సెంటర్ ప్రాజెక్ట్ మేనేజర్ గా గత 32 ఏళ్లుగా సమాజానికి అందిస్తున్న అంకితభావంతో కూడిన ఉచిత సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసినారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ (పీఎంపీ) లు పాత్ర అత్యంత కీలకమైనదని మేము గుర్తిస్తున్నామని. ఈలక్ష్యంలో మాతో భాగస్వాములు కావాలని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నామని కోరారు. కుష్టు వ్యాధి నివారణ మరియు చికిత్సలో మేము ఈ క్రింది ఉచిత సేవలను అందిస్తున్నామనిఅన్నారు. అనుమానిత కేసుల నిర్ధారణ మరియు పూర్తి స్థాయి యండిటి (మల్టీ-డ్రగ్ థెరపీ) చికిత్స. లెప్రసీ రియాక్షన్స్, మొండి పుండ్ల నిర్వహణలో ప్రత్యేక సంరక్షణ తీసుకుంటున్నామని, వైకల్యం ఉన్న రోగులకు ఉచిత పునర్నిర్మాణ శస్త్రచికిత్స, ఆసుపత్రిలో 24 పడకల సౌకర్యం కలదు, తీవ్రమైన సమస్యలు ఉన్నవారికి ఇక్కడ ఉండి చికిత్స పొందే సదుపాయం ఉందన్నారు. కేవలం వైద్యమే కాకుండా, రోగులు గౌరవ ప్రదంగా జీవించడానికి అవసరమైన సామాజిక, ఆర్థిక మద్దతును కూడా అందిస్తున్నామని అన్నారు.

### చర్మంపై స్పర్శ లేని మచ్చలు

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఐ. శాంతి మాట్లాడుతూ ప్రధానంగా కుష్టు వ్యాధి లక్షణాలలో చర్మంపై స్పర్శ లేని మచ్చలు, ముఖము, చెవులు, ఎద, వీపు మీద నొప్పి లేని బొడిపెలు, కనురెప్పలు కనుబొమ్మలు వాలిపోవడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, వాపులు, ముక్కదూలం అనిగిపోవుట గాని, గాలి ఆడకపోవడం గాని జరుగుతుందని, బొటనవేలు, చిటికెనవేలు, మనికట్టు పనిచేయకపోవడం, కాలి వేళ్ళు నేలకు రాసుకోవడం, పాదాలలో చెప్పులు జారిపోవడం, పాదాలు, చేతులపై బొబ్బలు పుండ్లు రావడం జరుగుతుందని, కుష్టు వ్యాధి మైక్రో బాక్టీరియం లేప్రీ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, ఈ క్రిములు తుమ్మడం వలన, దగ్గడం వల్ల వ్యాప్తి చెందుతాయని, వ్యాధి లక్షణాలు కనిపించుటకు మూడు నుండి ఐదు సంవత్సరాలు పట్టవచ్చు అని అన్నారు. అనంతరం సరస్వతమ్మ అనే కుష్టు వ్యాధి బాధితరాలిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అక్కడ అడ్మిట్ అయిన రోగులకు పండ్లు, బిస్కెట్లు, స్వీట్స్ పంపిణీ చేసినారు. కార్యక్రమంలో ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అనుముల జయప్రకాష్, రూడ్స్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, ఫిజియోథెరపిస్ట్ పీటర్ పాల్, జిల్లా పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, శ్రీధర్ రావు, శంకర్రావు, అపర్ణ, పేట్రీషియా ప్రైమ్ రాజ్, భవాని, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

### మున్సిపల్ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**లక్షెట్టిపేట, జనవరి 30 (వుదయం ప్రతినిధి):** మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని శ్రీనివాస్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... లక్షెట్టిపేట ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పాలనలో కాంగ్రెస్ మార్క్ చూపిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోనే ప్రభుత్వ స్కూల్, కాలేజీ నిర్మించి ఆదర్శంగా నిలిచామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంతో తెలంగాణ అభివృద్ధి బులెటిన్ లో ప్రచురితం అవడం మనకు గర్వకారణమని తెలిపారు. అమృత్ పథకం,పలు రోడ్లకు ఇప్పటికే నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయని వివరించారు. వచ్చే రెండేళ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడుతామని వెల్లడించారు. వెంకట్రావు పేట్ సోలార్ ప్లాంట్ తో మొదటి గ్రామంగా నిలుస్తుందన్నారు. ఇప్పటికే 4 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో సాగునీరు అందేలా ప్రణాళికలు రూపొందించమని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. వచ్చే ఎన్నికలకు ఏడాది ముందే ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసి రాష్ట్రంలోనే అభివృద్ధి పరంగా నియోజకవర్గంను రెండవ స్థానంలో నిలుపుతామన్నారు. సన్నబియ్యం, రేషన్ కార్డ్స్ ఇస్తూ ప్రజలకు అండగా ఉన్నామన్నారు. మెప్మా ఐకేపీ ద్వారా కోటి మంది మహిళలకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఇండస్ట్రియల్ పార్క్, ఇంటర్నేషనల్ ఫిష్ పాండ్, దండేపల్లి లో మోడల్ స్కూల్ తో పాటు పలు పాఠశాలల్లో ఇప్పటికే రూ. 45 కోట్లతో మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. తలసరి ఆదాయంలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉందని వెల్లడించారు. ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తల కష్ట ఫలితమే నేడు తాను నేడు ఎమ్మెల్యేగా ఉండటానికి కారణమని ప్రతి కార్యకర్తకు ధన్యవాదములు తెలిపారు. అంతేకాకుండా మున్సిపాలిటీ ప్రజలు తమ ఓటును కాంగ్రెస్ కు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి తనదే బాధ్యత అంటూ పునరుద్ఘాటించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గా దొంత అంజలి, వైస్ చైర్మన్ గా చల్లా నాగభూషణం, ఇతర వార్డ్ కౌన్సిల్ అభ్యర్థులను ప్రకటించారు. పలువురిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అందరికీ త్వరలోనే న్యాయం చేస్తుందని కార్యకర్తలకు హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఆరీఫ్, ఆర్ జీ పీ ఎస్ అధ్యక్షులు త్రిమూర్తులు,ఆర్టీఏ మెంబర్ శ్రీనివాస్,సర్పంచ్ లు నలమెల రాజు, సత్యన్న, మున్సిపాలిటితో పలు గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రానికి గర్వకారణం అనంత రాముడు

### ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ



**విజయవాడ జనవరి 30 వుదయం న్యూస్ బ్యూరో:-** వందే మాతరం అంశంపై భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ మరియు మైగోవ్ వేదిక ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి వ్యాస రచన పోటీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏకైక విద్యార్థిగా ఎంపికై నల్లిబోయిన అనంత రాముడు జాతి గౌరవాన్ని పెంచారని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ తెలిపారు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఇంటికి అనంతరాముడు వచ్చి తాను సాధించిన సర్టిఫికెట్ను గద్దె అనురాధకు చూపించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ అనంత రాముడుని అభినందించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ జాతీయ గౌరవం సాధించిన ఆంధ్ర లయోలా కళాశాల (ఏ ఎల్ సి) విద్యార్థి నల్లిబోయిన అనంత రాముడు రాష్ట్రానికి గర్వకారణమని కొనియాడారు. ఈ పోటీలో దేశవ్యాప్తంగా దాదాపు 30,000 మంది విద్యార్థులు పాల్గొనగా, కేవలం 78 మందికే అవకాశం దక్కిందని అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కరే ఎంపిక కావడం అందులో విజయవాడ ఈస్ట్ నియోజకవర్గానికి చెందిన అనంత రాముడు ఈ ఘనత సాధించడం ఎంతో సంతోషకరమన్నారు. "దేశభక్తి, జాతీయ భావం విద్యార్థుల్లో ఎంత బలంగా ఉందో ఈ విజయం చాటుతోందని, ఇలాంటి యువ ప్రతిభావంతులే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతారని అనంత రాముడి విజయం రాష్ట్రంలోని విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది" అని అన్నారు.అనంత రాముడిని గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన జాతీయ కార్యక్రమాలకు ఆహ్వానించటం ఆంధ్రప్రదేశ్‌కు లభించిన మరో గౌరవమని పేర్కొంటూ, అతని భవిష్యత్ విద్యా ప్రయాణానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని గద్దె అనురాధ తెలిపారు.



## నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు


**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) జనవరి 30వ తేదీ :** ఆత్మకూరు పట్టణంలోని నాలుగవ వార్డు పరిధిలో జేఆర్ పేట నందు విద్యుత్ సమస్యలను నివారించే క్రమంలో నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారిని కలిసి ట్రాన్స్ఫార్మర్ మంజూరు కొరకు విజ్ఞప్తి చేయగా వారి సహకారంతో ఇక్కడ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు స్థానిక నివాసి 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి తెలిపారు.. ఈ ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి వేగవంతంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసిన విద్యుత్ శాఖ ఏడిఈ చిన్నస్వామి నాయక్, పట్టణ ఏఈ జమీల బేగం ఇతర విద్యుత్ సిబ్బంది కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.. మొదట ట్రాన్స్ఫార్మర్ కు పూజా కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం ట్రాన్స్ఫార్మర్ ను ఏడిఈ చిన్నస్వామి నాయక్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను కొనసాగించారు. ఈ కార్యక్రమానికి వీధివాసులు హాజరయ్యారు.. తమ ప్రాంతంలోని లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినందుకు విద్యుత్ అధికారులకు వీరు ధన్యవాదాలు తెలిపారు.. ఏడిఈ చిన్నస్వామి నాయక్ మాట్లాడుతూ ఇక్కడ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలోని సుమారు 150 ఇళ్లకు లో వోల్టేజ్ విద్యుత్ సమస్య తీరిందని త్వరలో పట్టణంలోని మరో మూడు ప్రాంతాలలో నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుల వేధింపులకు మహిళ ఆత్మహత్య

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**వేంసూరు జనవరి 30 (వుదయం ప్రతినిధి )**గురువారం ఫిర్యాదుదారుడైన ఉప్పతల రాంబాబు తండ్రి గోపయ్య అడసర్లపాడు గ్రామం తరచుగా ఉప్పతల నాగమణి బెల్టు షాపు వద్ద మద్యం కొనుక్కొని త్రాగుతూ ఉంటాడని అదే క్రమంలో నిన్న అనగా 29 న ఫిర్యాదుదారుడు నాగమణి బెల్టు షాపులో మద్యం కొనుక్కుని త్రాగి ఇంటికి వచ్చినందుకు ఫిర్యాదుదారుని భార్య ఉప్పతల భవాని వయస్సు 40 సంవత్సరములు బెల్టు షాపు నడుపుతున్న నాగమణి దగ్గరకు వెళ్లి తన భర్తకు మద్యం ఎందుకు అమ్ముతున్నావు అని మందలించి వచ్చినదని అట్టి విషయము దృష్టిలో పెట్టుకుని సాయంత్రం నాగమణి నాగమణి తల్లి సాయమ్మ పెద్దమ్మలు తిరుపతమ్మ జయమ్మ అనువారు వెళ్లి ఫిర్యాదుదారుని భార్య భవానీని తిట్టి అవమానపరిచినారని మనస్థాపం చెంది రాత్రి తన ఇంటి గదిలో ఉన్న దూలమునకు చీరతో ఉరి వేసుకుని చనిపోయినదని ఫిర్యాదు చేయగా సదరు నాగమణి సాయమ్మ తిరుపతమ్మ జయమ్మ ల పై ఎస్ఐ కవిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. బెల్టు షాపుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.



# వేలాల గట్టు మల్లన్న గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

**జైపూర్,జనవరి 30(వుదయం విలేకరి):** జైపూర్ వేలాల గ్రామం గట్టు మల్లన్న ఆలయం గుట్ట మీద శుక్రవారం చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆధ్వర్యంలో 17వ గిరి ప్రదక్షిణ నిర్వహించారు.ఆరుద్ర నక్షత్రం సందర్భంగా చేపట్టిన గిరి ప్రదక్షిణ ఉదయం 9గంటలకు ప్రారంభం కాగా వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులు సామూహిక శివనామస్మరణ మధ్య గిరి ప్రదక్షిణ వైభవంగా నిర్వహించారు.

# స్వామివారికి రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చనలు



**ప్రొద్దుటూరు, జనవరి 30, (వుదయం ప్రతినిధి)** శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానము ప్రొద్దుటూరు మన అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రాతః కాలము నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చనలు ఉదయం 06 గంటలకు విశేషముగా గోపూజ గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉప దేవత మృత్యుంజయ మహా హోమములు జరిగినాయి. ఈ కార్యక్రమములో ఆలయ ఈ.ఓ. మరియు సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా కార్యక్రమములు ఘనంగా పూర్తి చేశారు.


# సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు సర్పంచ్ వినతి



**బెజ్జూర్ జనవరి 30 (వుదయం ప్రతినిధి )** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని మూగవెల్లి గ్రామపంచాయతీలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ రామ్మోహన్ రావు కు సర్పంచ్ కొడప శంకర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమాయక గిరిజనుల భూములను ధరణిలో సుగులను ఆసరా చేసుకొని దళారులు ఇబ్బంది పెడుతూ దశాబ్దాలుగా సాగు చేస్తున్న కాస్తు దారులను మోసం చేసి భూములను కబ్జా చేసి విక్రయాలు చేసినట్లుగా తెలిపారు. ఇలాంటి వాటిని ఉపేక్షించకుండా ఎవరి కబ్జాలో భూమి ఉంటుందో వారికి న్యాయం చేయాలని ముఖ్యంగా ఆదివాసి గిరిజనులకు న్యాయం జరిగేలా చూడాలని తహసీల్దారును కోరినట్లు తెలిపారు. మూగ వెల్లి గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘ సభ్యుల పుస్తకనిర్వాహన సమావేశాలు నిర్వహించుటకు గాను నూతన వివో భవనం కోసం ప్రభుత్వ స్థలాన్ని చూపించవలసిందిగా తాసిల్దారును కోరినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ చౌక ధరల దుకాణం నిర్వహణ కోసం అద్దె గదిలో అరకొర వసతులతో ప్రజలకు ఇబ్బందికరంగా చౌక ధరలను అందించడం జరుగుతుందని, వర్షాలు వచ్చిన పలుసార్లు ప్రభుత్వ రాయితీ బియ్యం తీసుకు వెళ్లడానికి ప్రజలు ఇబ్బంది పడుతుండగా చాలా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. వీటి నుండి ప్రజలకు మేలు చేయడానికి ఉపయోగకరంగా నూతన చౌక ధరల దుకాణ భవనాన్ని నిర్మించుకుంటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించవలసిందిగా వినతి పత్రంలో తెలిపినట్లు సర్పంచ్ కొడప శంకర్ పేర్కొన్నారు. అనంతరం నాయబ్ తహసిల్దార్ భీమ్లా నాయక్ చేతులమీదుగా గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారుల కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఆలం సీతారాం, మాజీ సర్పంచ్ కడప లక్ష్మి తదితరులు ఉన్నారు.


# మొక్కు తీర్చుకున్న వైఎస్ఆర్సీపీ నాయకులు

### టీటీడీ లడ్డులో వాడే నెయ్యిలో ఎలాంటి జంతువుల కొవ్వు కలవలేదని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో..



**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) జనవరి 31 తేదీ** ప్రస్తుత కూటమి ప్రభుత్వం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూలో వాడే నెయ్యిలో జంతువులు యొక్క కొవ్వు కలిసిందని గత జగన్ గవర్నమెంట్ ఈ అపచారం చేసిందని నింద మోపడం జరిగింది. ఈ విషయమై సుప్రీంకోర్టు తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డులో వాడే నెయ్యి లో ఎలాంటి జంతువులు కొవ్వు కలవలేదని తీర్పు ఇవ్వడంతో ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ వైఎస్ఆర్సిపి శ్రేణులు ఆత్మకూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో టెంకాయలు కొట్టి ముక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు, పవన్ కళ్యాణలు భక్తులకు క్షమాపణలు చెప్పాలి ఆలయాల మెట్లు ఇప్పుడు శుభ్రం చేయాలి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కలియుగ వైకుంఠంలో వెలసి ఉన్న దేవదేవుడైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అపవాదు వచ్చేలా ప్రఖ్యాతి చెందిన లడ్డు ప్రసాదంలో వైఎస్సార్సీపీ పాలనలో లడ్డు తయారిలో జంతువుల కొవ్వు కలిపారని చేసిన ఆరోపణలు అసత్యమేనని సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్లో తేటతెల్లం అయిందని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలతో శుక్రవారం రాత్రి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో సుప్రీంకోర్టు నియమించిన సిబిఐ ఛార్జీషీట్ ను స్వాగతిస్తూ ధ్వజస్తంభం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టారు. కూటమి పాలనకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఆలయం వెలుపల పార్టీ నాయకులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర విభాగం కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు ఏఎస్ పేట ఎంపీపీ బోయిళ్ల పద్మజారెడ్డి, న్యాయవాదుల విభాగం జిల్లా అధ్యక్షుడు నందా ఓబులేసులు విలేకర్లతో మాట్లాడారు. నాతన ధర్మానికి ప్రతినిధిని అని చెప్పుకొనే పవన్ కళ్యాణ్ అదే సనాతన ధర్మానికి అపవాదం వచ్చేలా ఆరోపణలు చేశారని, నిజాలు తెలిశాక ఇప్పటికైనా వెంకటేశ్వర స్వామి అలిపిరి మెట్లు శుభ్రం చేయాలని వారు పేర్కొన్నారు. మరోసారి ఆరోపణలు చేయకుండా వారిద్దరు ఫినాయిల్ తో నోరు శుభ్రం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి అల్లారెడ్డి ఆనందెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరి పులిమి రమేష్ రెడ్డి, అనంతసాగరం మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, గడ్డం శ్రీనివాసులు రెడ్డి, షేక్ రహీం, మీరామొహిద్దీన్, మస్తాన్ వలీ, మాలకొండయ్య, తోడేటి మణి, కొప్పోలు వెంకటేశ్వర్లు, నందవరం ప్రతాప్, ప్రసాద్, కలాం, విష్ణువర్ధన్ రెడ్డి, బాలచెన్నయ్య, ఖాదర్ మస్తాన్, శ్రీనివాసులునాయుడు, తోడేటి అశోక్, గడ్డం దిలీప్, షారూక్, అశోక్, రవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మీరు హామీ ఇవ్వండి.. నెరవేర్చే బాధ్యత నాది!

### ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సమావేశంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం వుదయం బ్యూరో జనవరి 30**వార్డుల్లోకి వెళ్ళండి.. జనం సమస్యలను గుండెలకు హత్తుకోండి.. పరిష్కరిస్తామని గట్టిగా హామీ ఇవ్వండి.. వాటిని నెరవేర్చే బాధ్యత తనది" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం అభ్యర్థులకు స్పష్టం చేశారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో 32 వార్డుల అభ్యర్థులు, ఇన్-చార్జులతో శుక్రవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి మాట్లాడుతూ... మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటే, ఏదులాపురం రూపురేఖలను మారుస్తానని మంత్రి చెప్పారు. అభివృద్ధిలో ఏదులాపురాన్ని రాష్ట్రానికే ఒక దిక్సూచిగా, ఆదర్శ మున్సిపాలిటీగా నిలబెట్టే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు.

నియోజకవర్గ అభివృద్ధిలో ఏదులాపురాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులోనూ తాను స్వయంగా పర్యటించి ప్రచారం నిర్వహిస్తానని వెల్లడించారు. ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, దూకుడుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వార్డు, జోనల్ ఇన్-చార్జులు, అభ్యర్థులు సమన్వయంతో ప్రతి ఓటరును కలిసి కాంగ్రెస్ వైపు తిప్పుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను వివరిస్తూనే, అభివృద్ధి పట్ల వారికున్న నిబద్ధతను చాటిచెప్పాలన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకోవడమే ఏకైక లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని మంత్రి పొంగులేటి దిశానిర్దేశం చేశారు.

# ఒక ఊరికే లీడర.. ఆ లీడర్ పని గోవిందా!

### పెత్తనం పలుకుతున్నా.. పట్టించుకునే ఊరు కరువే

**జైపూర్, జనవరి 30(వుదయం విలేకరి)** జైపూర్ మండలంలో ఉన్న ఒకే ఒక్క గ్రామానికి పరిమితమైన నాయకత్వం కలిగిన వ్యక్తి, తాను మాత్రం అన్ని గ్రామాలకు నాయకుడినని భావిస్తూ పెత్తన ధోరణితో ముందుకెళ్తున్న తీరు ఇప్పుడు మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాటల్లో మాత్రం పెద్ద లీడర్... చేతల్లో మాత్రం ఖాళీ హస్తమే అన్న విమర్శలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక్క ఊరిలోనే ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన ఆ నాయకుడు, ఇతర గ్రామాలపై కూడా ఆధిపత్యం చెలాయించాలని ప్రయత్నించడం హాస్యాస్పదంగా మారుతోందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఏ ఊరిలో అడుగు పెట్టినా అక్కడి ప్రజలు పట్టించుకోని పరిస్థితి నెలకొనడంతో, అతని రాజకీయ ప్రభావం క్రమంగా క్షీణిస్తున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాను ప్రజలతో మాట్లాడే సంస్కారం లేదు కానీ వాళ్లపై మాటలతో విరుచుకు పడడం వాళ్లు చెప్పేది వినకుండా నేను చెప్పిందే మీరు వినాలి అనడంపై పూర్తిగ విఫలమవడం అతనిపై ప్రజల్లో నమ్మకం పూర్తిగా కోల్పోయిందని తెలుస్తోంది. ఒకప్పుడు తన వెంట నడిచిన కార్యకర్తలే ఇప్పుడు దూరం అవుతున్నారు, గ్రామ రాజకీయాల్లో నాయకత్వం అనేది పెత్తనం కాదని, సేవ అని గ్రహించని నాయకులకు ఇదే గతి అంటూ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఒక్క ఊరినే నడిపించలేని వ్యక్తి అన్ని ఊర్లకు నాయకుడినని చెప్పుకోవడం ప్రజాస్వామ్యానికి అవమానమని పలువురు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, మాటల మంటలు మాత్రమే మిగిలి.. పని మాత్రం గోవిందా అయిన ఈ నాయకుడి రాజకీయ భవితవ్యంపై అనుమానాలు మేఘాల్లా కమ్ముకుంటున్నాయి. రానున్న రోజుల్లో ప్రజలు ఎవరి వెంట నిలబడతారో, ఎవరి పెత్తనాన్ని తిరస్కరిస్తారో కాలమే నిర్ణయించాల్సి ఉంది.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి

**మధిర జనవరి 30, (వుదయం ప్రతినిధి)** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అహింసను ఆయుధంగా,సత్యాన్ని మార్గంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. వారి జీవితం మనకు ధైర్యం,సహనం, మానవత్వం నేర్పిన అమూల్యమైన పాఠమని, గాంధీ ఆదర్శాలను మన జీవితాల్లో ఆచరించడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,పులిబండ్ల చిట్టిబాబు,పత్తిపరపు సంగయ్య, ఆవుల కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్,జింకల కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్,మైలవరపు చక్రి, గౌసుద్దీన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి తదితరులు పాల్గొన్నారు

# అక్కపై తమ్ముడు,అతని భార్య విచక్షణ రహితంగా దాడి

### న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు

**బయ్యారం, వుదయం ,జనవరి 30 :** బయ్యారం మండలంలో రోజు రోజుకి కుటుంబ బంధాలు,బంధుత్వాలు మంట కలిసి పోతున్నాయి.అలాంటి సంఘటనే మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన వల్లేపల్లి పద్మ తన తల్లి దండ్రులు కొల్ల విజయ,సుశీల ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు.బ్రతికున్నన్ని రోజులు తమ కూతుళ్ళే సర్వసం అనుకుని జీవించిన దంపతులు వారు కనుమూసేసరికి, కొడుకు ప్రత్యక్షమయ్యాడు.ఈ నెల 29న అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఉండగా తన తమ్ముడు కొల్లా పూర్ణచంద్రరావు అతని భార్య అజిత ఇద్దరు కలిసి ఆమెపై విచక్షణ రహితంగా దాడి చేసినట్లు బాధితురాలు వల్లేపల్లి పద్మ తెలిపారు. ఇంట్లో ఉండొద్దని ఇంటి సామాన్లన్నీ బయటపడ వేసి చేతులు కాళ్లు విరిచి విచక్షణారహితంగా దాడి చేసినట్లు ఆరోపించారు.ఈ దాడిలో పక్కటెముకలో కనపడని గాయాలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.

గతంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నట్లు,ఈ దాడి మరింత కుంగదీసిందని,భర్తకు దూరమై 42 సంవత్సరాలు తల్లిదండ్రుల వద్దనే జీవన జీవనం సాగిస్తున్న ఆమె పట్ల తమ్ముడు కర్కషంగా వ్యవహరించినట్లు ఆవేదన వ్యక్తం చేసింది.తన తండ్రి చనిపోయే ముందు ఎవరికి ఎంతెంత ఇవ్వాలో ఆస్తి పంపకాల్లో వీలునామా రాసి పరమపదించారని దాని ప్రకారమే నడుచుకుంటానని,నాపై దాడి చేసిన వారి పట్ల చట్టపరంగా శిక్షించాలని వేడుకుంది.దీనిపై దాడి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**బయ్యారం, వుదయం,జనవరి 30 :** రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన భవనాలు ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నూతన పంచాయతీ భవనాలను మంజూరు చేస్తుందని కోటగడ్డ సర్పంచ్ కాయం వరలక్ష్మి అన్నారు.బయ్యారం మండలం కోటగడ్డ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్,ఉపసర్పంచ్ సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు.ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో బీటీ రోడ్లు మెరుగుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేధా శ్రీనివాస్,వార్డు సభ్యులు సిరిగద్దె సందీప్,కాయం వెంకన్న,ఎర్రిపోతుల కుమార్, కాయం బుజ్జమ్మ, పసనాడి శిరీష, దొంతు పురుషోత్తం, సూరబాక అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు

జగిత్యాల జనవరి 30 (వుదయం ప్రతినిధి) రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లాకు నియమితులైన ఎన్నికల జనరల్ అబ్సర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు శుక్రవారం జగిత్యాల మున్సిపాలిటీలలో జరుగుతున్న నామినేషన్ ల సరళిని పరిశీలించారు ఈ సందర్భంగా ఎన్నికల జనరల్ అబ్సర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు అందరు ఎన్నికల నియమావళి మేరకు తమ విధులు నిర్వర్తించాలని అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని పత్రాలు నింపడం సరైనా ధ్రువీకరణ పత్రాలు వంటివి రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలంచాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ఉపయోగించుకునేలా సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు పోటీ చేసే అభ్యర్థులు నిర్దేశించిన వ్యయ పరిమితి మేరకు ఖర్చులు చేయాలని అందుకు



ప్రత్యేక బ్యాంక్ ఖాతా తీసుకోవాలని తెలిపారు ఫ్లయింగ్ స్కాడ్ ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి టీములు తమ విధులు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు ఎన్నికల్లో నియమితులైన సిబ్బంది ఎన్నికల నియమావళి ప్రకారం తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు అధికారులందరూ సమన్వయంతో ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ స్పెషల్ ఆఫీసర్ మధు సూదన్ మున్సిపల్ కమిషనర్ లు తహసీల్దార్ లు సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు రిటర్నింగ్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ధర్మపురి మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తి113 నామినేషన్లు దాఖలు 75 మంది అభ్యర్థుల పోటీ

ధర్మపురి,జనవరి 30 (వుదయం ప్రతినిధి):సెకండ్ ఆర్డినరీ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ధర్మపురి మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శాంతియుతంగా,నిర్దేశిత ఎన్నికల నిబంధ నల ప్రకారం కొనసాగింది. మున్సి పాలిటీ కార్యాలయంలో నిర్వహిం చిన ఈ ప్రక్రియలో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అధికారు ల వివరాల ప్రకారం, ధర్మపురి మున్సి పాలిటీ పరిధిలో మొత్తం 113 నామినేషన్లు స్వీకరించబడినట్లు తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియ లో సుమారు 75 మంది అభ్యర్థు లు వివిధ వార్డుల నుంచి తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. అభ్యర్థులతో పాటు వారి అనుచ రులు కూడా మున్సి పాలిటీ కార్యాలయానికి చేరుకో వడంతో పరిసర ప్రాంతాలు సంద డిగా మారాయి.నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు జరగ కుండా అధికారులు పటిష్ట భద్రతా ఏర్పా ట్లు చేశారు.ఎన్నికల కోడ్‌ను కట్టు దిట్టంగా అమలు చేసినట్లు తెలి పారు.అభ్యర్థుల నామినేషన్ల ను



ఎన్నికల నిబంధనలకు అనుగు ణంగా పరిశీలించే ప్రక్రియ కొనసా గుతోందని అధికారులు పేర్కొన్నా రు .నామినేషన్ల పరిశీల న అనంత రం అర్హత పొందిన అభ్యర్థుల పూర్తి, ఖచ్చితమైన వివరాలను శనివారం అధికారి కంగా వెల్లడిస్తామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబ డుతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తదుపరి దశల షెడ్యూల్‌ను కూడా త్వరలో ప్రకటించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ధర్మపురి మున్సిపా లిటీలో ఈ ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో సమ్మక్క?సారలమ్మ జాతర వైభోగం

వుదయం , సిద్దిపేట ప్రతినిధి, జనవరి 30:సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామం, చిన్న మేడారంగా పేరుగాంచిన ఈ గ్రామంలో సమ్మక్క?సారలమ్మ జాతర అత్యంత వైభోగంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరుగుతోంది. తంగళ్ళపల్లి సమ్మక్క?సారక్క కమిటీ సభ్యులు జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ అమ్మవారి దర్శన భాగ్యాన్ని కలిగిస్తున్నారు.ఈ జాతరకు సిద్దిపేట, హుస్నాబాద్, చేర్యాల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవార్లపై అపారమైన భక్తితో భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ జాతరలో పాల్గొంటున్నారు.డప్పులు, వాయిద్యాల నడుమ కోలాహలంగా కొనసాగుతున్న ఈ జాతర భక్తులకు కనుల పండువగా నిలుస్తోంది. గ్రామమంతా భక్తుల రద్దీతో, పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. భక్తుల రాకతో తంగళ్ళపల్లి గ్రామం ఆధ్యాత్మిక శోభతో మరింత వెలుగొందుతోంది.జాతర సందర్భంగా కమిటీ సభ్యులు పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తూ భక్తుల మన్ననలు పొందుతున్నారు. అమ్మవారి కృపతో ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని భక్తులు ప్రార్థిస్తున్నారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన ?

**సిద్దిపేట జిల్లాలో ఉద్రిక్తత**

వుదయం , సిద్దిపేట ప్రతినిధి, జనవరి 30:మాజీ మంత్రివర్యులు, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా చింతమడక గ్రామంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు గుమిగూడి తమ ఆగ్రహాన్ని వెలిబుచ్చారు.ఈ సందర్భంగా జక్కాపూర్‌లో కూడా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిరసనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి చేసిన కేసీఆర్‌పై రాజకీయ ప్రేరేపితంగా సిట్ నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. ఇలాంటి చర్యలు బీఆర్ఎస్ శ్రేణులను భయపెట్టలేవని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, గ్రామస్థాయి నాయకులు,

కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా "జై కేసీఆర్", "జై తెలంగాణ" నినాదాలతో చింతమడక గ్రామం మార్మోగింది.పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పోలీసులు ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేయగా, నిరసన శాంతియుతంగా ముగిసింది.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు...



కోరుట్ల జనవరి 30 (వుదయం ప్రతినిధి) రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లాకు నియమితులైన ఎన్నికల వ్యయ పరిశీలకులు డి శ్రీనివాస్ శుక్రవారం మెట్ పెల్లి మున్సిపాలిటీలలో జరుగుతున్న నామినేషన్ ల సరళిని పరిశీలించారు ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు అందరు ఎన్నికల నియమావళి మేరకు విధులు నిర్వర్తించాలని అన్ని పత్రాలు నింపడం సరైనా ధ్రువీకరణ పత్రాలు వంటివి రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలంచాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు పోటీ చేసే అభ్యర్థులు నిర్దేశించిన వ్యయ పరిమితి మేరకు ఖర్చులు చేయాలని అందుకు ప్రత్యేక బ్యాంక్ ఖాతా తీసుకోవాలని ఖర్చులు చేసిన మేరకు బిల్లులు సమర్పించాలని అలాగే పార్టీ పరంగా చేసే వ్యయం పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థి వ్యయం లను అన్నింటిని నమోదు చేయాలని సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులకు సూచించారు ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషన్ లు తహసీల్దార్ లు సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు రిటర్నింగ్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# దుబ్బాక మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగింపు ?

చివరి రోజున హోరాహోరీ వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 30:సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో దుబ్బాక మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ హోరాహోరీగా కొనసాగి శుక్రవారం నాటికి ముగిసింది. చివరి రోజున వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థులు భారీ సంఖ్యలో నామినేషన్ కేంద్రానికి తరలిరావడంతో పరిసర ప్రాంతాల్లో సందడి నెలకొంది.నామినేషన్ చివరి రోజున దుంపలపల్లి ఐదో వార్డు అభ్యర్థి గాడి స్వాతి దయాకర్ పటేల్ నామినేషన్ దాఖలు చేసే ముందు అత్తమామల ఆశీర్వాదం తీసుకుని కేంద్రానికి వెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వినూత్నమైన దృశ్యం అక్కడున్నవారిలో సంతోషాన్ని కలిగించడంతో పాటు అందరి దృష్టిని ఆకర్షించింది.నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. అధికారులు, పోలీసులు సమన్వయంతో వ్యవహరించడంతో నామినేషన్ ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా కొనసాగింది.వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ మద్దతుదారులతో భారీ ర్యాలీలుగా మండల కార్యాలయానికి చేరుకుని అధికారికంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అభ్యర్థుల వెంట పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు రావడంతో నామినేషన్ కేంద్రం పరిసర ప్రాంతాలు ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని రాజకీయ పార్టీలూ గట్టి పోటీకి సిద్ధమవుతుండటంతో దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం రోజు రోజుకు మరింత వేడెక్కుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు

**కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు పోలింగ్ ఆఫీసర్ బైరి విజయ్ కుమార్**

కోరుట్ల జనవరి 30 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని పోలింగ్ ఆఫీసర్ బైరి విజయ్ కుమార్ అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్స్ చాప కిషోర్ సుతారి నవీన్ కుమార్ తెలిపారు శుక్రవారం కోరుట్ల బార్ అసోసియేషన్ పోలింగ్ ఆఫీసర్ బైరి విజయ్ కుమార్ అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్స్ చాప కిషోర్ సుతారి నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు



98 మంది సభ్యుల్లో 92 ఓట్లు పోలయ్యాయని 06 ఓట్లు పోలుకాలేదని వివరించారుప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించగలిగినందుకు సహకారం అందించిన కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులందరికీ పోలింగ్ ఆఫీసర్ బైరి విజయ్ కుమార్ అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్స్ చాప కిషోర్ సుతారి నవీన్ కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# లక్షెట్టిపేటలో 157 నామినేషన్స్

లక్షెట్టిపేట, జనవరి 30 (వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీలో నామినేషన్స్ చివరి రోజైన శుక్రవారం మొత్తం 157 నామినేషన్స్ వచ్చినట్లు కమిషనర్ విజయ్ కుమార్ తెలిపారు. బీజేపీ నుంచి 42,బీఎస్పీ 4,సీపీఎం 3, కాంగ్రెస్ 42, బీఆర్ఎస్ 42,ఇతర పార్టీలు 6, ఇండిపెండెంట్ 18 మొత్తం 157 నామినేషన్స్ స్వీకటించినట్లు ఆయన తెలిపారు.

# యాకమ్మ ను పరామర్శించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

చెన్నరావుపెట. జనవరి 30 ( వుదయం. న్యూస్ ప్రతినిధి )చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం సాంబయ్య తల్లి ముత్యం యాకమ్మ ఈరోజు మరణించగా వారి భౌతిక కాయని సందర్శించి పూలమాలవేసి నివాళర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ మాజీఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, సొసైటీ డైరెక్టర్, మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కొత్తపేటలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన సీఐ రవీందర్.

బయ్యారం, జనవరి 30 (వుదయం ప్రతినిధి):క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని గార్ల బయ్యారం సీఐ రవీందర్ అన్నారు.కొత్తపేట క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం సీఐ మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు.ఈ పోటీల గురించి కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు.ఈ సందర్భంగా సీఐ రవీందర్, ఎస్ఐ తిరుపతి, ప్రవీణ్ నాయక్ కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి,ఉపసర్పంచ్ రావి వీరభద్రం,వార్డ్ సభ్యులు చల్లా సురేష్,బొమ్మకంటి రాంబాబు,భూకే శ్రీను,స్వరూప, కిషన్,నాగమ్మ,మదన్,బుర్ర దుర్గారావు,రఘుపతి ,ప్రశాంత్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముున్సిపల్ ఎన్నికలు: క్షేత్రస్థాయిలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట, జనవరి 30 (వుదయం ప్రతినిధి)సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న 2వ సాధారణ పురపాలక సంఘం ఎన్నికల ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం హుస్నాబాద్‌లో పర్యవేక్షించారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అయేషా మస్రత్ ఖానంతో కలిసి హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చేర్యాల, దుబ్బాక, గజ్వేల్ మరియు హుస్నాబాద్ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోందని తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న అభ్యర్థులందరికీ టోకెన్లు ఇచ్చి నామినేషన్లు స్వీకరించాలని, ఆ తర్వాత గేట్లు మూసివేసి ఎవరినీ అనుమతించకూడదని అధికారులను ఆదేశించారు నామినేషన్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని స్పష్టం చేశారు. నామినేషన్ ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీయించాలని, అన్ని కేంద్రాల్లో 100 శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, అభ్యర్థుల పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే రిసీవ్డ్ స్లిప్ ఇవ్వాలని ఆర్‌ఓలను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్ ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

వరంగల్, జనవరి 30 (వుదయం ప్రతినిధి) : వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన సీనియర్ ఐఏఎస్ అధికారి, జి ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎస్ టి చీఫ్ కమిషనర్ రఘునందన్ రావు ను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ తదితరులు ఉన్నారు.

# స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీ.?

**సర్పంచ్ శాంతి కిషన్ నాయక్**

.బయ్యారం,జనవరి 30( వుదయం ప్రతినిధి):గాంధీజీ అహింస, సత్యం, త్యాగం అనే మార్గాలతో భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించి స్ఫూర్తిగా నిలిచారని బయ్యారం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ అన్నారు.మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో గాంధీ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయుధాలు లేకుండా పోరాడి విజయం సాధించిన మహానుభావుడు గాంధీ అన్నారు. ఆయన జీవితం మనకు నైతిక విలువలు, సహనం, శాంతి ఎంత ముఖ్యమో నేర్పుతుందన్నారు. గాంధీజీ ఆశయాలను



ఆచరించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జానీ,ములుకూరి వీరారెడ్డి,పెద్దినేని వెంకటేశ్వరరావు,దాసరి శ్రీధర్,ప్రమోద్ రెడ్డి,కత్తి రాధాకృష్ణ,ములుకూరి శ్రీనివాస్ రెడ్డి,బొమ్మగాని సుజాత, మండ రేణుక,నందిపాటి బవాణి, వెంకన్న సురేష్,తాటి జనార్ధన్,సురేష్,ఇమ్మమ్,ఆకునూరి సూర్యనారాయణ,రామగిరి వెంకటేశ్వర్లు,బీరెడ్డి శ్రీనివాస్,పెద్ద బుజ్జి,మధు తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ నర్సింహుని కళ్యాణానికి నెరెళ్ల నుండి తలంబ్రాలు? సర్పంచ్ కాసారపు బాల గౌడ్ ఆధ్వర్యంలో పట్టువస్త్రాల సమర్పణ



నెరెళ్ల,జనవరి 30( వుదయం ప్రతినిధి): అనాదిగా వస్తున్న సంప్రదాయా న్ని కొనసాగిస్తూ బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవానికి నెరెళ్ల గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రా లను సిద్ధం చేశారు.

శుక్రవారం గ్రామ సర్పంచ్ కాసారపు బాల గౌడ్ ఆధ్వర్యంలో గ్రామం నుండి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్లారు.గ్రామ సర్పంచ్ స్వయంగా పట్టువస్త్రాలను ధరించి, మంగళ వాయిద్యాల మధ్య పురవీధుల గుండా ప్రదర్శనగా వెళ్లారు.ఈ సందర్భం గా భక్తులు స్వామివారి నామస్మ రణతో గ్రామాన్ని ఆధ్యాత్మిక సాగరంగా మార్చారు. పూర్వీకుల కాలం నుండి వస్తున్న ఈ ఆచారా న్ని ఏటా ఘనంగా నిర్వహించడం విశేషం.?గ్రామ గౌరవాన్ని చాటిచె బుతూ,దైవ కార్యంలో ముందుం డి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సర్పంచ్ బాల గౌడ్ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్వామివారి కళ్యాణ మహోత్సవానికి గ్రామం తరపున ఈ కానుకలు సమర్పించడం ఎంతో సంతోషకరమని పలువురు పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్కపై తమ్ముడు,అతని భార్య విచక్షణ రహితంగా దాడి.-న్యాయం చేయాలని పోలీసులకు పిర్యాదు

.బయ్యారం, వుదయం ,జనవరి 30.బయ్యారం మండలంలో రోజు రోజుకి కుటుంబ బంధాలు,బంధుత్వాలు మంట కలిసి పోతున్నాయి.అలాంటి సంఘటనే మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన వల్లేపల్లి పద్మ తన తల్లి దండ్రులు కొల్ల విజయ,సుశీల ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు.బ్రతికున్నన్ని రోజులు తమ కూతుళ్ళే సర్వసం అనుకుని జీవించిన దంపతులు వారు కనుమూసేసరికి, కొడుకు ప్రత్యక్షమయ్యాడు.ఈ నెల 29న అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఉండగా తన తమ్ముడు కొల్లా పూర్ణచంద్రరావు అతని భార్య అజిత ఇద్దరు కలిసి ఆమెపై విచక్షణ రహితంగా దాడి చేసినట్లు బాధితురాలు వల్లేపల్లి పద్మ తెలిపారు. ఇంట్లో ఉండొద్దని ఇంటి సామాన్లన్నీ బయటపడవేసి చేతులు కాళ్లు విరిచి విచక్షణారహితంగా దాడి చేసినట్లు ఆరోపించారు.ఈ దాడిలో పక్కటెముకలో కనపడని గాయాలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. గతంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నట్లు,ఈ దాడి మరింత కుంగదీసిందని,భర్తకు దూరమై 42 సంవత్సరాలు తల్లిదండ్రుల వద్దనే జీవన జీవనం సాగిస్తున్న ఆమె పట్ల తమ్ముడు కర్కషంగా వ్యవహరించినట్లు ఆవేదన వ్యక్తం చేసింది.తన తండ్రి చనిపోయే ముందు ఎవరికి ఎంతెంత ఇవ్వాలో ఆస్తి పంపకాల్లో వీలునామా రాసి వరమవదించారని దాని ప్రకారవే నడుచుకుంటానని,నాపై దాడి చేసిన వారి పట్ల చట్టపరంగా శిక్షించాలని వేడుకుంది.దీనిపై దాడి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# పాలస్తీనా విశేషాలు తెలిపిన వినీత్ తివారి

హైదరాబాద్, జనవరి 30 (వుదయం ప్రతినిధి) :జాతీయ అరసం కార్యదర్శి శ్రీ వినీత్ తివారి గారు పాలస్తీనా పర్యటన నుంచి వచ్చి అక్కడి ప్రభుత్వాలు, ప్రజలు, ఉద్యమాలు మొదలైన పలు అంశాల తమ అనుభవాలను సవివరంగా తెలిపారు. ఈ సభకు తెలంగాణ అరసం పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత విశాలాంధ్ర దినపత్రిక సంపాదకులు శ్రీ ఆర్. వి. రామారావు గారు అధ్యక్షత వహించారు. ఈ సభ ఆరంభంలో జనవరి 29న దివంగతులైన ప్రముఖ రచయిత అరసం నేత అయిన




డాక్టర్ చందు సుబ్బారావు గారికి నివాళులు అర్పించారు. తెలంగాణ అరసం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాపోలు సుదర్శన్ ఆహ్వానము, కృతజ్ఞతలు తెలిపారు.